# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 103    బుధవారం | 18 అక్టోబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




## మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు

దేవీ శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా బుధవారం నాలుగో రోజు సుప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని మహాలక్ష్మి క్రమంలో అలింకరించారు. అమ్మవారిని ఉదయం సూర్యప్రభ వాహనంలో, సాయంకాలం హంసవానంపై ఊరేగించారు. మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

**- వరంగల్ వాయిస్, కల్చరల్**



# ఉచితాలకు ముకుతాడు

- పార్టీల మేనిఫెస్టోలపై ఎన్నికల సంఘం నజర్
- నిధులు ఎక్కడినుంచి తెస్తారంటూ ప్రశ్న
- రేపటిలోగా వివరాలు సమర్పించాలంటూ లేఖ
- డొల్లతనం ఉంటే ఊరుకునేది లేదంటూ హెచ్చరిక
- ఈసీ తీరుతో ప్రధాన పార్టీల్లో ఉత్కంఠ



ఎన్నికలు వచ్చాయంటే చాలు అధికారమే లక్ష్యంగా అన్ని రాజకీయ పార్టీలు పావులు కదుపుతాయి. ఎత్తులకు పై ఎత్తులు వేస్తుంటారు. ఓట్లు దండుకునేందుకు అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ కళ్లబొల్లి వాగ్దానాలు చేస్తుంటారు. వివిధ తాయిలాలను ప్రకటిస్తుంటారు. సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టించేందుకు కూడా వెనుకాడరు. తీరా ఎన్నికలు ముగియగానే ముఖం చాటేసే నేతలే ఎక్కువగా ఉంటున్నారు. ఇలాంటి మోసాలపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించింది. ఉచిత హామీలకు ముకుతాడు వేసేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా రాజకీయ పార్టీలు ప్రవేశపెడుతున్న మేనిఫెస్టోలపై ఈసీ నజర్ వేసింది. అధికారంలోకి వచ్చేందుకు పార్టీలు ఇస్తున్న హామీలు తీర్చడానికి ఉన్న వనరులు ఏంటని ప్రశ్నించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం అన్ని రాజకీయ పార్టీలకు లేఖ రాసింది. దీనిపై అక్టోబర్ 19 లోపు కచ్చితమైన సమాచారం ఇవ్వాలంటూ ఆదేశించింది. దీంతో ప్రధాన పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది.

**- వరంగల్ వాయిస్ ప్రతినిధి**


వివరాలు 2లో..





2లో


## దొరల తెలంగాణ.. ప్రజల తెలంగాణ మధ్య ఎన్నికలు

- నేషనల్ ఫెస్టివల్‌గా మేడారం జాతర
- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం..
- కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ



## ఓరుగల్లు మణిహారం..

### శ్రీ సత్యసాయి కన్వెన్షన్ హాల్



వివరాలు 6, 7 పేజీలలో..




## వర్ధన్నపేటలో టిఫిన్ బాక్సులు స్వాధీనం

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి ఇంట్లో దాచి ఉంచిన వాటర్ బాటిల్స్, లంచ్ బాక్స్‌లకు సంబంధించి బ్యాగులను టాస్క్ ఫోర్స్ సీఐ బాబులాల్, ఎన్నికల స్పెషల్ ఫ్లయింగ్ స్కాడ్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన ఈ దాడుల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 39 వాటర్ బాటిల్స్, 15 బ్యాగులు, 25 టిఫిన్ బాక్సులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

**- వరంగల్ వాయిస్, వర్ధన్నపేట**